ప్రజాశక్తి

గురువారం 22 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

సాయం లేకున్నా సన్నద్ధం

ఐతానగర్‌లో దుక్కి దున్నిన పొలం

- ఖరీఫ్ సాగుకు సమాయత్తమవుతున్న రైతులు
- దుక్కులు ప్రారంభం సాగునీటి కోసం ఎదురు చూపులు
- రైతు భరోసా కేంద్రాలకు చేరని విత్తనాలు
- రబీలో దెబ్బతిన్న కౌలు రైతులకు భారంగా పెట్టుబడులు

ప్రజాశక్తి-తెనాలి

ధాన్యాగారంగా పేరొందిన కృష్టా డెల్టా పరిధిలో రైతులు ఖరీఫ్ సాగుకు సమాయత్తమవుతున్నారు. సాధారణంగా ఈ ప్రాంతంలో దాదాపు ఐదు లక్షల ఎకరాలకు పైగా వరి సాగవుతుంది. నిన్నమొన్నటి వరకూ వర్షాల కోసం ఎదురు చూసిన రైతులు ఇప్పుడిప్పుడే పడుతున్న తొలకరి జల్లులతో సాగుకు శ్రీకారం చుడుతున్నారు. రబీలో అకాల వర్షాలకు రైతులు పూర్తిగా దెబ్బతినగా ఆ నష్టాల ఊబిలో నుంచి కోలుకోక ముందే ఖరీఫ్‌కు సాగుకు సిద్ధడుతున్నారు.

జూన్ తొలి వారంలోనే ఖరీఫ్ సాగు పనుల్లో రైతులు నిమగ్నమవాల్సి ఉన్నా ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలతో కొంత ఆలస్యమైంది. ప్రతి ఏటా జూన్ 10, 12 తేదీల్లో సాగునీరు విడుదలతుంది. అయితే ఈ ఏడాది ఇటీవల మంత్రి రాంబాబు నీటిని లాంఛనంగా విడుదల చేసినా అవి కాల్వలకు రాలేదు. మరోవైపు పంటకాల్వలు, మురుగు కాల్వల్లో తూటికాడ, గుర్రపుడెక్క పెరిగిపోయింది. కొన్నిచోట్ల గడ్డి మందు చల్లించి మిన్నకుంటున్నారు. కొన్నిచోట్ల కాల్వలు సరిచేయలేదు. ఈ పరిస్థితుల్లో సాగునీరు విడుదలైనా దిగువ ప్రాంతాలకు చేరే పరిస్థితిలేదు. అయినా రైతులు మాత్రం ఇప్పటికే కొందరు దుక్కి దున్నారు. మరికొంత మంది దుక్కి దున్నే పనిలో నిమగ్నమయ్యారు. వర్షాలు,

▶ 2లో

తూర్పు డెల్టాకు నీరు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

తూర్పు డెల్టాకు బుధవారం 1705 క్యూసెక్కులు విడుదల చేయగా పశ్చిమ డెల్టాకు 516 క్యూసెక్కుల నీటిని డెల్టాలోని వివిధ కాల్వలకు విడుదల చేశారు. డెల్టా సెంట్రల్ సబ్ డివిజన్ ప్రధాన కేంద్రం దుగ్గిరాల మీదుగా బకింగ్ హామ్ కెనాల్ నుంచి కొమ్మమూరు కాల్వకు నీరు చేరింది. నిజాంపట్నం తూర్పు పడమర పడవల కాల్వతో పాటు పంట కాల్వలకు నీటిని పంపుతున్నారు. మరమ్మతులు పూర్తికాకుండానే నీరు విడుదల చేయడంపై రైతులు పెదవి విరుస్తున్నారు. నాగార్జున సాగర్ నుంచి 900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండగా పులిచింతల నుంచి 4200 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఇందులో 1051 క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజికి చేరుతున్నాయి. కృష్ణాపశ్చిమ డెల్టా, గుంటూరు ఛానల్, సాగర్ ఆయకట్టు పరిధిలో కాల్వల నిర్వహణ, తూటికాడ, గుర్రపు డెక్కపనులకు టెండర్లు ఖరారవ్వని నేపథ్యంలో ముందస్తుగా నీరు విడుదల చేసినా చివరి భూములకు నీరు అందడం ప్రశ్నార్థకంగా మారింది

సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

రైతు సమస్యలపై 30న ధర్నా

జయప్రదానికి రైతులంతా విజయవాడకు తరలిరావాలి : కృష్ణయ్య

ప్రజాశక్తి - పెదనందిపాడు

రైతుల, కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 30న విజయవాడలో జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. సంఘం కాకుమాను, పెదనందిపాడు మండలాల విస్తృత సమావేశం మండల కేంద్రమైన పెదనందిపాడులోని స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్ర వద్ద బుధవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు అధ్యక్షత వహించగా కృష్ణయ్య మాట్లాడుతూ రైతులకు సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని, ఇన్పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకూ మద్దతు ధరలు కల్పించాలన్నారు. కల్తీ విత్తనాలను అరికట్టాలని, వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలని, పాడి రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో నాలుగు లక్షల మంది పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో చేసిన పోరాట స్ఫూర్తితో సమస్యలపై రైతులు ఉద్యమించాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, వారిని ఆదుకోకుంటే దేశ ఆహార భద్రతకే ముప్పని చెప్పారు. అనంతరం రైతు సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బి.శంకరయ్య రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు కె.హరిబాబు మాట్లాడారు. నాయకులు కె.చంద్రరావు, సిహెచ్.యానాదులు, సిహెచ్.సురేంద్ర, పి.రాంబాబు, జి.వీరయ్య చౌదరి, షేక్ సుభాని, ఎన్.వంశి, కె.బాబు పాల్గొన్నారు.

నేడు, రేపు వర్సిటీలో మెగా జాబ్‌మేళా

7లో

హత్య కేసులో 13 మందికి యావజ్జీవం

తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి సంచలన తీర్పు

ప్రజాశక్తి-తెనాలి

యువకుడు హత్య కేసులో గుంటూరు జిల్లా తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి బుధవారం సంచలన తీర్పును వెల్లడించారు. కేసులో ఏకంగా 13 మంది నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. ప్రస్తుత బాపట్ల జిల్లా రేపల్లె మండలం అడవులదీవి పంచాయతి పరిధిలో మహమ్మదీయపట్నంలో 2016 జూలై 17న జరిగిన ఘటన అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గ్రామానికి చెందిన యువతి జాస్మిన్, అడవులదీవికి చెందిన షణ్ముఖ శ్రీసాయి అప్పట్లో ప్రేమికులు. వారి

▶ 2లో

గుంటూరులో యోగసనాలు వేస్తున్న కలెక్టర్ తదితరులు

శారీరక, మానసిక దృఢత్వానికి యోగా

పలు ప్రాంతాల్లో జోరువాన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు,పల్నాడు జిల్లాలో వర్షాలు కొనసాగుతున్నాయి. నైరుతీ రుతుపవనాల ప్రభావంతో గత రెండు రోజులుగా రెండు జిల్లాల పరిధిలోని వివిధ మండలాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. బుధవారం రెండు జిల్లాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పెదకూరపాడులో పిడుగుపాటుకు పొలంలో ఉన్న రైతు గుంటూరు పోలయ్య (70) దుర్మరణం పాలయ్యాడు. బుధవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గుంటూరు మిర్చి యార్డులో స్వల్పంగా మిర్చి టిక్కిలు తడిసిపోయాయి. పలు గ్రామాలు, పట్టణాల్లో పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరుపారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రత ఉండగా సాయంత్రం వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. మరోవారం పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

గుంటూరు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గుంటూరులోని పలు ప్రాంతాల్లో రోడ్లపై వర్షం నీరుపారింది. కాల్వలలో గత కొంతకాలంగా పూడికలు తీయకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు, వర్షం కలసిరోడ్డుపై పారింది. దీంతో పాదాచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఉద్యోగులు ఇళ్లకు చేరే సమయంలో వర్షం కురవడంతోపలువురు ఇబ్బందిపడ్డారు.

మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు దుగ్గిరాలలో అత్యధికంగా 61.2 మిల్లీ మీటర్ల వర్షం కురవగా అత్యల్పంగా తుళ్లూరులో 0.4 మిల్లీ మీటర్లు కురిసిందని అధికార వర్గాలు తెలిపాయి. కొల్లిపర 55.4, తెనాలి 44.8, పెదనందిపాడు 44.2, మంగళగిరి 34.4, చేబ్రోలు 17.4, కాకుమాను 16.4, తాడేపల్లి 9.4, తాడికొండ 1.4, ఫిరంగిపురం 1.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పల్నాడు జిల్లా పెదకూరపాడులో గతరెండు రోజులుగా ఒక

▶ 2లో

గుంటూరు నగరం అరండల్‌పేటలో నిలిచిన వర్షపు నీరు

నేడు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-గుంటూరు

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై 22న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొనాలని ఏపి రాష్ట్ర ఏపి రాష్ట్ర గవర్నమెంట్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంపీ టీచర్స్ అండ్ వర్కర్స్ జేఏసీ జిల్లా చైర్మన్ వై.నేతాజీ, సెక్రెటరీ జనరల్ బి.ముత్యాలరావు, జిల్లా కో-చైర్మన్ బి.లక్ష్మణరావు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలలోపు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో టోల్‌ఫ్రీ నెంబర్ 1902కు ఫోన్ చేసి సమస్యలు చెప్పాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరాలని, ప్రతి ఒక్క ఉద్యోగి కాల్ సెంటర్‌కి ఉదయం 12 లోగా ఫోన్ చేసి మాట్లాడాలని సూచించారు.

సాయం లేకున్నా సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సాగు నీటి కోసం ఎదురు చూస్తున్నారు.

కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరం

సాగుకు సమాయత్తం కావాలంటే పెట్టుబడి, విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి రావాలి. అయితే విత్తు నుంచి పంట కొనుగోలు వరకూ రైతు భరోసా కేంద్రాలు అండగా ఉంటాయని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. వరి విత్తనాలు ఇప్పటికీ రైతు భరోసా కేంద్రాలకు చేరలేదు. ఎరువుల సంగతి సరేసరి. భూమి సారవతం కోసం దుక్కిలో కలిపి దున్నే పిల్లిపెసర, జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట విత్తనాలే ఆర్బీకేల ద్వారా ప్రస్తుతం అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇదిలా ఉండగా అకాల వర్షాలకు తడిసిన రబీ పంటలైన జొన్న, మొక్కజొన్నను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అదీ తూతూమంత్రంగానే ముగించింది. ఈ నేపథ్యంలో రబీ నష్టం నుంచి కోలుకోకుండానే కౌలు రైతులు ఖరీఫ్‌పై దృష్టి సారించాల్సి వచ్చింది. దీనికితోడు కౌలు రైతు గుర్తింపు కార్డులు సకాలంలో తీసుకుంటే పెట్టుబడికి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు. కాని కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలంటే భూ యజమాని అనుమతి లభించటం కౌలు రైతులకు శాపంగా మారింది. దీంతో పెట్టుబడులతోపాటు కౌలు చెల్లింపు కోసమూ కౌలు రౌతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ సహకారమే లేదు

మేకల చిట్టిబాబు, కౌలురైతు

గతేడాదితో పోలిస్తే వాతావరణంలో చాలా తేడా ఉంది. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులు, సాగునీటి విడుదల జాప్యాల మధ్య ఇప్పుడిప్పుడే సాగుకు సిద్ధమవు తున్నాం. మాకు ప్రభుత్వ సహకారమేమీ లేదు. రబీలో తడిసిన మొక్కజొన్న కొనుగోలు చేస్తామని మొండి చెయ్యి చూపింది. సవాలక్ష ఆంక్షలతో కొనుగోలు చేసిన వాటికి చెల్లింపుల్లోనూ జాప్యమే. వెద పద్ధతిలో సాగు చేసే వరికి సకాలంలో నీరు అవసరం. వర్షాభావ పరిస్థితులు ఎదురైతే రైతులకు ఆదిలోనే సమస్యలు ఎదురవుతాయి.

పూడిక తీత లేదు.. విత్తనాల్లేవు..

ములకా శివసాంబిరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



ఖరీఫ్ సీజన్ ఆరంభమైనా సాగునీటి విడుదల చర్య ల్లేవు. పంట కాల్వల్లో తూటికాడ, గుర్రపుడెక్క తొలగించలేదు. కొన్నిచోట్ల గడ్డిమందు చల్లి వదిలేశారు. తీరా సాగునీరు విడుదలయ్యాక కాంట్రాక్టర్లకు అప్పగించి, తూతూ మంత్రంగా పనులు చేయించటం ఆనవాయితీగా మారింది. కృష్ణాడెల్టా దిగువ ప్రాంత రైతులకు సాగునీరు లభ్యతలో తీవ్ర జాన్యం నెలకొంటుంది. విత్తనాలు ఇప్పటికీ రైతు భరోసా కేంద్రాలకు చేరలేదు. 2011 కౌలు రైతు చట్టాన్ని రద్దుచేసి, ఆ స్థానంలో 2019 చట్టం తెచ్చిన కారణంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు దక్కే పరిస్థితిలేదు. భూయజమాని అంగీకారం, సంతకం ఉంటే తప్ప కౌలు రైతుకు గుర్తింపు కార్డు రాదు. కనీసం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లభిస్తే వారికి కొంత వెసులుబాటు కలిగినట్టే.

వరి విత్తనాలకు ఇండెంట్ పెట్టాం

జి.ప్రేమ్‌సాగర్, మండల వ్యవసాయాధికారి, తెనాలి

ఖరీఫ్ సాగుకు వరి విత్తనాలు ఆర్బీకేలకు చేరలేదు. ప్రభుత్వానికి ఇండెంట్ పంపించాం. ప్రస్తుతం రైతులకు పిల్లిపెసర, జీలుగ, జనుము వ్తితనాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇస్తున్నాం. భూసార పరీక్షల నిమిత్తం మండలం మొత్తం మీద దాదాపు 750 మట్టి నమూనాలను సేకరించి గుంటూరు ల్యాబ్‌కు పంపాం. ఖరీఫ్ సాగుకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం.

పలు ప్రాంతాల్లో జోరువాన

(మొదటి పేజీ తరువాయి)

మోస్తరుగా వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో జల్లులు పడ్డాయి.

ప్రజాశక్తి-కారెంపూడి

కారెంపూడి మండలంలో ఏకధాటిగా రెండు గంటల పాటు కురిసిన వర్షానికి రోడ్లు జలమాయమయ్యాయి. చింతపల్లి, ఒప్పిచర్ల, నరమాలపాడు, పెదకొదమగుండ్ల తదితర గ్రామాల్లో వర్షపు నీరు రోడ్లపై నిల్వ చేరింది. వర్షంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ శాఖ అధికారులు వాటిని తొలగించి విద్యుత్తుకు అంతరాయం లేకుండా పనులు చేస్తున్నారు. ముందస్తు పత్తి పంట సాగు చేసిన రైతులు బోర్ల నుండి తమ పొలాలకు నీళ్ల మళ్లించడంతో భూగర్భ జలాలు కూడా అడుగంటి పోవడంతో వర్షం మేలు చేసిందని రైతులు చెబుతున్నారు.

ఎగిరిపడిన రేకులు... తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-తాడేపల్లి

తేలికపాటి జల్లులతో ప్రజలు సేదతీరారు. భారీ ఈదురు గాలులకు ఉండవల్లిలో దేవుడి మాన్యంలో దోష యాగం కోసం ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు ఎగిరి విజయవాడ అమరావతి రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో రాకపోకలు జరగకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. నిత్యం విఐపిలు, వివిఐపిలు, జడ్జిలు, సెక్రటరియేట్ ఉద్యోగులు, సిఎంఒ అధికారులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారు. యాగం చేసే నిర్వాహకులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో తెగిన గాలిపటాల్లా రేకులు రోడ్డు మీద పడ్డాయి. ఈ గ్రౌండ్‌లోనే పదుల సంఖ్యలో పిల్లలు ఆటలాడుతూ ఉంటారు. ఈ గ్రౌండ్‌ను వాకింగ్ ట్రాక్, పార్కుగా చేయాలని ఎప్పటినుంచో స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడంలేదని, యాగానికి ఎలా అనుమతిచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధిలోని దిడుగు గ్రామ సమీపంలో పంట పొలాలకు వెళ్లే కాల్వ నుండి వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. అమరావతి వయా దిడుగు క్రోసూరు రోడ్డుపై నీరు ప్రవహించడం, రోడ్డుకు ఇరువైపులా మోకాళ్ల లోతు గుంతలు ఉండడంతో వాహనదార్లు భయపడ్డారు. నీరు తగ్గే వరకు అనేకమంది వాహనదార్లు నిరీక్షించారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ కాలువలు వర్షం నీరుతో నిండి మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. అంబేద్కర్ కాలనీ, రైలుపేట, ముట్లకుంట కాలనీ, శంగార వనం, వెన్నపూస కాలనీ, హనుమాన్ నగర్, ఓబయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ పారుదల లేక మురుగునీరు రోడ్లపై చేరింది. స్థానిక విద్యానగర్లో డ్రెయినేజీ కాలవలు వర్షం నీరు నిండి నివాసాల మధ్య మురుగునీరు చేరి తటాకాలను తలపించింది. నరసరావుపేట రోడ్డులోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద ప్రధాన కాల్వ వర్షం నీరుతో ప్రవహించింది. కాల్వ పారుదల లేక మురికి కూపంగా మారింది. డ్రైనేజీ మురుగునీరు పంచాయతీ రాజ్ కార్యాలయ ఆవరణలోకి చేరింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వర్షం నీరు చేరి చెరువును తలపిస్తోంది. కారంపూడి రోడ్‌లోని వెన్నెల సూపర్ మార్కెట్ వద్ద వర్షం నీరు నిలిచి రాకపోకలు స్తంభించాయి. శృంగార వనంలోని డ్రెయినేజీ కాలువలు వర్షం నీరుతో నిండి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధాన్ని వెదజల్లాయి. ఏనుగుపాలెం రోడ్డులోని ప్రధాన డ్రెయినేజీ కాల్వ నుండి శృంగారవనం కాల్వలోకి ప్రవహించాయి. డ్రెయినేజీ సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

మున్సిపల్ కమిషనర్ ను కలిసిన 'మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం మున్సిపల్ కమిషనర్ గా చార్జి తీసుకున్నటువంటి నయీమ్ అహమ్మద్ డీఈ గా బాధ్యతలు తీసుకున్నటువంటి శ్రీనివాసరావును మున్సిపల్ కమిషనర్ ఆఫీసులో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపకులు తిరుమల శెట్టి ఉమాశంకర్,కార్యదర్శి గుడివాడ పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నయీం మాట్లా డుతూ సంస్థకు తమ వంతు ప్రోత్సాహాన్ని అందిస్తానని ఆయన తెలిపారు

రాష్ట్రంలో అరాచక వికేంద్రీకరణ : పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జగన్ పాలనలో నిత్యం హత్యలు, దాడులు, అత్యాచారాలతో రాష్ట్రం వల్లకాడులా మారిందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పు ల్లారావు బుధవారం నాడు ఆరో పించారు. స్థానిక తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కారంపూడి మండల తెదేపా అధ్యక్షుడిపై హత్యాయత్నం అప్రజాస్వామికమని అన్నారు. కారంపూడి ఘటనను మరువముందే నరసరావుపేటలో వ్యక్తి హత్య జరగడం పల్నాడు ప్రాంతంలో శాంతిభద్రతల దుస్థితికి నిదర్శనమని మండిపడ్డారు. పల్నాడు ప్రాంతంలో తాలిబన్ల మాదిరి వైసిపి గూం డాలు రెచ్చిపోతున్నరన్నారు. పల్నాడును ఏం చేయాలనుకుంటున్నారో? ఈ హత్యా రాజకీయాలు ఎందుకో?.. సీఎం సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు.

హత్య కేసులో 13 మందికి యావజ్జీవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రేమను జాస్మిన్ తల్లిదండ్రులు అంగీకరించలేదు. యువతికి మరో వ్యక్తితో వివాహం చేసేందుకు సన్నాహాలు చేశారు. ఈ క్రమంలో జాస్మిన్ తల్లి దండ్రులు ఓ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు చినమట్లపూడి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేరనే సమాచారాన్ని సాయికి జాస్మిన్ ఫోన్ ద్వారా తెలిపింది. శ్రీసాయి తన మిత్రుడు పవన్‌తో కలిసి జాస్మిన్ ఇంటికి వెళ్లారు. అయితే జాస్మిన్ ఇంట్లోకి ఇద్దరు యువకులు వెళ్లడాన్ని ఇంటి ఎదురుగా ఉన్న మరో వ్యక్తి అయిన బాషా గమనించి జాస్మిన్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. దీంతో జాస్మిన్‌ను ఆమె తల్లిదండ్రులు ఫోన్‌లోనే నిందించారు. అదే సమయంలో బాషా తలుపుకొట్టడంతో భయపడిన జాస్మిన్, సాయి, పవన్‌ను దొడ్డి దారినే జాస్మిన్ బయటకు పంపిచేసింది. వారు వెళ్లిన కొద్ది సేపటికే తాను చనిపోతున్నానంటూ శ్రీసాయికి ఫోన్ చేసింది. కంగారు పడిన శ్రీసాయి తన మిత్రడు పవన్‌తో కలిసి క్షణాల్లో అక్కడకు చేరుకున్నాడు. వారు చేరుకునేలోగానే జాస్మిన్ ఉరేసుకుంది. ఈలోగా అక్కడి చేరుకున్న జాస్మిన్ తల్లిదండ్రులకు ఆమె మృతికి శ్రీసాయి, పవన్ కారణమంటూ బాషా చెప్పటంతో వారితో పాటు గ్రామస్తులు ఆగ్రహించారు. శ్రీసాయి, పవన్‌ను సమీపంలోని ఉర్దూ పాఠశాల వద్ద చెట్టుకు కట్టేసి విచక్షణా రహితంగా కొట్టారు. కనీసం తాగేందుకు నీరు కూడా ఇవ్వకుండా పాశవికంగా వ్యవహరించారు. గాయాలపై కారం చల్లటం, ముఖంపై మూత్రం పోయటం వంటి జుగుప్సాకరమైన చర్యలకు పాల్పడ్డారు. వారి దాడికి తట్టుకోలేని షణ్ముఖశ్రీసాయి మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో మొత్తం 21 మందిని నిందితులుగా చేర్చారు. విచారణ సమయంలో నలుగురు మృతి చెందారు. తెనాలి జిల్లా కోర్టులో సాక్ష్యాదారాలను పరిశీలించి, వాదోపవాదాలు ముగిసిన పిదప 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి తీర్పు నిచ్చారు. నలుగురు మహిళలపై కేసును కొట్టివేశారు. మిగిలిన 13 మంది షేక్ షాహిదుల్లా, షేక్ ఆసిఫ్, షేక్ నాగూర్‌బాషా, షేక్ ఫజల్, షేక్ ఖాదర్, షేక్ మహ్మద్ బాజి, షేక్ మౌలాలి, షేక్ ఖలాలుల్లా, షేక్ మీరా, షేక్ నూరుల్లా, షేక్ బుడా, షేక్ జుబీర్, షేక్ జైనుల్లాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. తీర్పుపై మృతుని తల్లి ప్రియదర్శిని హర్షం వ్యక్తం చేశారు.

శిక్ష నుంచి మినహాయింపు పొందిన నలుగురు మహిళలు చాలా పాశవికంగా వ్యవహరిం చారని, వారికి కూడా శిక్ష విధించాలని కోరుతూ అప్పీలుకు వెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. ప్రాసిక్యూషన్ తరఫున ఎపిపి డి.మోహన్‌రెడ్డి వాదించగా, ప్రాసిక్యూషన్ అసిస్టెంట్‌గా మారౌతు సాంబశివరావు పనిచేశారు.

అన్నపై తమ్ముడు హత్యాయత్నం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పాత గుంటూరులోని మాచిరాజువారి వీధిలో బుధవారం అన్నపై తమ్ముడు హత్యాయత్నం చేసిన ఘటన తెలిసింది.పోలీసుల కథనం ప్రకారం మాచిరాజువారివీధిలో 2 వ లైన్ లో నివాసం ఉండే పొను గోటి భాస్కర్ రెడ్డి, అతని తమ్ముడు నరేంద్ర రెడ్డి ఇద్దరు మద్యం మత్తు లో ఘర్షణకు దిగారు. నరేంద్ర రెడ్డి తన అన్న అయిన భాస్కర్ రెడ్డి రెడ్డి మీద కత్తిపీట తో దాడి చేసి, గాయపరచగా, పాత గుంటూరు పోలీస్ వారు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

దళితులపై అక్రమ కేసులు దుర్మార్గం

ప్రజాశక్తి-పెదకూరపాడు

దళితులపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు దుర్మార్గమైన చర్యని పెదకూరపాడు టిడిపి ఎస్సీ సెల్ నేత పాటిబండ్ల బాలయ్య అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ముస్సాపురం గ్రామంలో దళితులపై పేదలపై వైసీపీ నేతలు తప్పుడు కేసులు పెట్టడం ఆనవాయితీ అయిందన్నారు. అధికారులను అడ్డం పెట్టుకొని తప్పుడు కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు. పాటిబండ్ల బ్రహ్మం కుటుంబం తప్పుడు కేసులు నమోదు చేసి వేధిస్తున్నారన్నారు. టీడీపీ దళతనేతలు మాజీ ఎంపీటీసీ పాటిబండ్ల బ్రహ్మం, పాటిబండ్ల రాజారత్నం, రత్నం, గోగులపాటి వెంకటేశ్వరరావు, పాటిబండ్ల జోసెఫ్ఫ పాల్గొన్నారు.

దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయండి

ప్రజాశక్తి - రెంటచింతల

దివ్యాంగుల చట్టం 2016ను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని దివ్యాంగుల సంఘం జిల్లా నాయకులు ఎం శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు దివ్యాంగుల పెన్షన్ పెంచాలని ఎటువంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల రుణ సౌకర్యం కల్పించాలని ఇంటి స్థలాలు కేటాయించి గహాలు నిర్మించి అందజేయాలని కోరారు. ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

50 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం నండూరులో అక్రమంగా నిలువ ఉంచిన మద్యం బాటిళ్లను పొన్నూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఎస్సై భార్గవ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని రెండు కిరాణా షాపుల్లో దాడులు చేసి మద్యం సీసాలు పట్టుకున్నా మన్నారు . దీనిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఎస్సై భార్గవ్ మాట్లాడుతూ అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నూరు మండలం నండూరులో..

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధిలోని అత్తలూరులో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న పూనకాలనరేష్ దుకాణంలో 23 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్నట్టు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బ్రహ్మం తెలిపారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో ఎస్సై నాగేంద్రరావు,సిబ్బంది పాల్గొన్నారు.

24 నుంచి 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-నరసరావుపేట

జూన్ 24 నుంచి జిల్లాలో గ్రామ స్థాయిలో 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించ నున్నామన్నారు. ముందుగా జూన్ 23 లోపు వాలం టీర్లు, గ్రామ సారథులు, మండల స్థాయి అధికారులకు కార్యక్రమంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బంది జూన్ 24 నుంచి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పథకాలు అందడంలో ఇబ్బందులు ఉంటే అక్కడికక్కడే సంబంధిత పత్రాల సేకరణ చేస్తారన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా సమస్యను నమోదు చేసి వారం రోజుల తర్వాత నిర్వహించే జగనన్న సురక్ష క్యాంపులో సమస్యలు పరిష్కరిస్తా మన్నారు. జగనన్న సురక్షను విజయవంతం చేయాలని జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

91 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధిలోని వైకుంఠపురంలో పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేపట్టి గూడు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చింది ముఖ్యమంత్రి జగనేనని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం వైకుంఠపురంలో పేదలకు జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం ఎస్సీ కాలనీకి చెందిన 91 మందికి లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. కేవలం ఇళ్ళ స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇళు కట్టించి ఇవ్వడం జగనన్న పాలనలోనే సాధ్యమైం దన్నారు. ఇళ్లస్థలాలు అందుకున్న వారు వెంటనే ఇళ్ల

నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో అందరికీ మేలు జరుగుతుందని చెప్పారు.

బస్సు ప్రమాదంలో యువతికి గాయాలు

గాయపడిన కృష్ణవేణి బాయి

ప్రజాశక్తి - ఈపూరు: కదులుతున్న బస్సులో నుంచి దిగుతూ జారి కింద పడటంతో వివాహిత యువతికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన ఈపూరులో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లాపల్లి మండలం చక్రాయపాలెం తండా కు చెందిన నేనావత్ కృష్ణవేణి బాయి పిడుగురాళ్ల నుండి వినుకొండ వెళ్తున్న బస్సులో లాలిపురం సమీపంలో ఈపూరు వెళ్లేందుకు ఎక్కింది. అయితే ఈపూరు గ్రామాన్ని బస్సు దాటి మండల పరిషత్ కార్యాలయం వద్దకు చేరేసరికి ఒక్కసారిగా దిగేందుకు ప్రయత్నించి జారిపడింది. దీంతో తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రురాలి ని ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం 108 ద్వారా నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అంగలకుదురులో జూదరులు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి: పేకాట స్థావరంపై బుధవారం రూరల్ పోలీసులు దాడి చేశారు. రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం అంగల కుదురులో పేకాడుతున్న సమాచారంతో శిబిరంపై దాడి చేశారు. ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2,160 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఏడు స్కూలు బస్సులపై కేసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ వాహన తనిఖీ అధికారులు విద్యా సంస్థల బస్సుల సామర్థ్యంపై పరిశీలన చేస్తున్నారు. బుధవారం ఏడు బస్సులను తనిఖీ చేసి కేసులు నమోదు చేసినట్టు జిల్లా రవాణశాఖ అధికారి షేక్ కరీం తెలిపారు. వీటిల్లో డ్రైవర్లు యూనిఫాం లేకుండా తిరుగుతున్న స్కూలు బస్సులు, వాహనాలకు సంబంధించిన పత్రాలు సరిగా లేకపోవడం, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం తదితర అంశాలపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతాయని చెప్పారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	40,866
మిర్చి ఎగుమతి	:	43,386
మిర్చి నిల్వ	:	13,386

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,500 - 23,500
నెం.5	10,500 - 19,000
273	11,000 - 21,500
341	9,000 - 22,500
4884	21,000 - 21,000
సూపర్ 10	20,000 - 24,000
	నాన్ ఎసి
తేజ	9,000 - 24,200
బడిగి	9,500 - 22,500
దేవనూరు డీలక్స్	11,000 - 22,000
తాలుకాయలు	5,000 -14,000
	ఎసి
334	10,500 - 22,000
341	13,000 - 22,000
సూపర్ 10	20,000 - 20,000
తేజ	10,000 - 24,200
బడిగి	9,500 - 24,000
తాలుకాయలు	5,000 -13,500

మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీలో విజయవంతంగా కరోటిడ్ స్టెంట్ అమరిక

ప్రజాశక్తి - నరసరావుపేట

రక్తపోటు,చక్కెరవ్యాధి, కొలెస్ట్రాల్ అదుపులో లేకపోవడంతో కుడి వైపు నరాలు చచ్చుపడి అపస్మారక స్థితిలో తమ హాస్పిటల్ కు వచ్చిన 67 ఏళ్ల వద్ధురాలికి పరీక్షల అనంతరం శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయం నుండి కాపాడడం సంతోషంగా ఉందని మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పట్టణ సమీపంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన పాములమ్మ అనే వద్ధురాలిని అపస్మారక స్థితిలో కుటుంబ సభ్యులు తమ హాస్పిటల్ కు తీసువచ్చారన్నారు. తమ హాస్పిటల్ బందం న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమెకు ప్రాథమిక పరీక్షలలో మెదడుకు రక్తం సరఫరా అయ్యే కుడి ఎడమ వైపు రక్త నాళాలు దెబ్బ తిని రక్తం గడ్డ కట్టడంతో ఆమెకు పక్షవాతం సోకిందన్నారు. సాధారణంగా ఇటువంటి పరిస్థితులలో మొదట 1 వైపు ఆపరేషన్ చేసి కొన్ని రోజుల తర్వాత 2వ వైపు ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని కానీ 80 శాతం రక్త నాళాలు దెబ్బ తినడంతో కుడి ఎడమ రెండు వైపులా రక్త నాళాలకు ఒకే సమయంలో స్టెంట్ అమరక విజయవంతంగా పూర్తి చేశామన్నారు. అనంతరం 48 గంటలలోనే ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగు పడడంతో డిశ్చార్జ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్ కు రాగానే సత్వర చికిత్స అందించి పాములమ్మను కాపాడడంతో కుటుంబ సభ్యులు డాక్టర్ కారసాని శ్రీనివాస రెడ్డికి, డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కారసాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి అత్యవసర చికిత్స అందించాల్సిన పరిస్థితులలో రోగిని గుంటూరు విజయవాడ వంటి దూర ప్రాంతాలకు తరలించే క్రమంలో

డాక్టర్ కారసాని, డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డితో చికిత్స పొందిన పాములమ్మ , ఆమె కుటుంబ సభ్యులు

పరిస్థితి విషమించడం కొన్ని సందర్భాలలో మరణం వాటిల్లిడం జరుగుతుందన్నారు. తమ హాస్పిటల్ లో కరోటిడ్ యాంజియో గ్రామ్ సదుపాయం మరియు అనుభవం కలిగిన న్యూరాలజిస్ట్ అందుబాటులో ఉండడం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. పక్షవాతం అని అనుమానం రాగానే బాధితుడికి సరైన సమయంలో ..... థ్రాంబో లిటిక్ థెరపి ఇవ్వొచ్చని పక్షవాత లక్షణాలను గుర్తించిన 4 గంటలలోపు చికిత్స అందించడం ద్వారా వ్యాధి తీవ్రత తగ్గించి రక్షించే అవకాశం ఉంటుందన్నారు. పక్షవాతం రాగానే చికిత్స చేయడంతో పాటు కారణాలను తెలుసుకొని చికిత్స అందించడం రోగికి మెరుగైన చికిత్స అందించడంతో పాటు మళ్లీ పక్షవాతం బారిన పడకుండా కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. శారీరక శ్రమ లేని ప్రతి ఒక్కరూ విధిగా నడక,వ్యాయామం యోగా చేయాలని మద్యపానం, ధూమపానం ఖైని గుట్కా వంటి పొగాకు మిళిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డాక్టర్ కారసాని సూచించారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినది

పచ్చిపులుసు లక్ష్మీ తిరుపతమ్మ W/o రామనాథం, R/o పిడుగురాళ్ళ గ్రామం, పల్నాడుజిల్లా, నేను తెలియజేయునది ఏమనగా ది.12-6-2023న నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ అయిన డాక్యుమెంట్ నెం. 1398/80 ని పోగొట్టుకున్నాను. కనుక ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేయవలసినదిగా కోరుతున్నాను.

ఇట్లు

P.Chandrakala,
Advocate,
Piduguralla.
Cell : 9440668769

ఒరిజినల్ దస్తావేజులు పోయినది

పల్నాడుజిల్లా, ముప్పాళ్ళ మండలం, నార్నెపాడు గ్రామానికి చెందిన చింకా కానయ్య తండ్రి బాలకోటయ్యకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. సత్తెనపల్లి మండలం, లక్కరాజుగార్లపాడు రెవెన్యూ పరిధిలో వున్న య. 1.22 1/2 సెంట్లు వ్యవసాయ భూమికి సంబంధించిన దస్తావేజులు పోయినవి. సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ అయిన దస్తావేజు నెం. 7775/2016 బ్యాంకులో రుణం తీసుకునేందుకు లక్కరాజుగార్లపాడు నుండి ద్విచక్రవాహనంపై సత్తెనపల్లి వస్తుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజులతో పాటు లింకు డాక్యుమెంట్లు కూడా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు. స్వయంగా తెచ్చిచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు

చింకా కానయ్య, తండ్రి : బాలకోటయ్య,
నార్నెపాడు, ముప్పాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.

రక్షణ చర్యల్లేక బలవుతున్న కార్మికులు

- సున్నపు పరిశ్రమల్లో నిత్యం ఏదో ఒక ప్రమాదం
- పట్టించుకోని యాజమాన్యం
- చూసీచూడనట్టుగా అధికారులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పరిశ్రమల్లోని కార్మికులు బతుకులు గాలిలో దీపంలా మారుతున్నాయి. కనీస రక్షణ చర్యలు కూడా లేకపోతుండటంతో పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల్లో కార్మికులు బలైపోతున్నారు. గడిచిన 30 సంవత్సరాల కాలంలో దక్షిణాది రాష్ట్రాల్లో సున్నపు పరిశ్రమకు పెట్టింది పేరు పిడుగురాళ్ళ . ఇక్కడి సున్నపు పరిశ్రమల్లో కార్మికుల బతుకులు దయనీయంగా మారాయి. గతంలో వందల సంఖ్యలో బట్టీలు, పదులు సంఖ్యలో క్వారీలు, వందల సంఖ్యలో సున్నం తయారీ పరిశ్రమలు ఉండేవి.వేలాది మంది కార్మికులు ఈ పరిశ్రమలలో పనిచేస్తూ జీవించేవారు. కాల క్రమేణ పరిశ్రమల సంఖ్య తగ్గడం,పరిశ్రమల్లో యంత్రాలు రావడం వల్ల కార్మికుల సంఖ్య తగ్గుతోంది. సున్నపు పరి శ్రమలలో లాభాలు అర్జించిన యాజమాన్యాలు వారి లాభాపేక్ష మాత్రమే చూసుకుంటున్నారు.వారి అభివృద్ధికి, వారు లాభాలు గడించేందుకు తోడ్పడ్డ కార్మికులకు మాత్రం కనీస రక్షణ చర్యలు కల్పించలేకపోతున్నారు. సున్నపు పరిశ్రమల్లో నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటూ ఉంటోంది. ఆయా ప్రమాదాల్లో ఎంతో మంది కార్మికులు కాళ్లూచేతులు పోగొట్టుకుంటుంటే, మరికొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో బాధితుల కుటుంబాలకు ఎంతో కొంత ముట్టజెప్పి చేతులు దులుపుకుంటున్న యాజమాన్యాలు, కార్మికులకు కనీస రక్షణ చర్యల ఏర్పాటులో మాత్రం అలసత్వం వహిస్తున్నారు. వందలాది పరిశ్రమలు వేలమంది కార్మికులు ఉన్న ఈ ప్రాంతంలో కార్మిక చట్టాలు మాత్రం అమలు జరగట్లేదు. పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం సూచించిన నిబంధనలు ఏ మాత్రం ఆయా పరిశ్రమల్లో పాటించని పరిస్థితి. కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేని పరిశ్రమలు ఉన్నాయంటే కార్మికుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుంది. ఇక, పరిశ్రమల్లో తనిఖీలు చేయాల్సిన అధికారుల సంగతి సరేసరి. చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు

పరిశ్రమలో ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు (ఫైల్‌ఫొటో)

లేకపోలేదు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు తమకు ఎటువంటి సమాచారం లేదని చెబుతున్నారే తప్ప, పరిశ్రమల్లో కార్మికులకు వారి హక్కుల గురించి అవగాహన కూడా కల్పించడం లేదంటే యాజమాన్యాల పట్ల వారు ఎంత ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారో అర్థంపడుతుంది. .సున్నపు క్వారీలలో జరిగే బ్లాస్టింగులు, బట్టీలలో వచ్చే వేడి,విషవాయువులు,సున్నం తయారీ పరిశ్రమలలో కలిగే ఆనారోగ్యాల వల్ల కార్మికులు బలవుతున్నారు. వారికి ఎటువంటి రక్షణ చర్యలు కల్పిస్తున్నారనే వివరాలు కూడా పరిశ్రమల్లో కనిపించవు. అధికారులు వాటి గురించి పట్టించుకోరు. సంబంధిత శాఖకు చెందిన ఉన్నతాధి .కారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు క్విజ్ లింగారావుపాలెం జెడ్‌పి పాఠశాలకు ప్రథమస్థానం

ప్రజాశక్తి - యడ్లపాడు

ఆర్థిక విద్యపై అవగాహన అంశంపై ఆర్‌బిఐ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ యడ్లపాడు శాఖ బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతిని లింగారావుపాలెం జెడ్‌పి పాఠశాల విద్యార్థులు జావీద్ - సుశాత్, రెండో బహుమతిని యడ్లపాడు జెడ్‌పి పాఠశాల విద్యార్థినులు పూజిత - అనూషా, మూడో బహుమతిని జయలక్ష్మి-శిరీష సాధించారు. పోటీల్లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌లు అందించారు. పోటీలను యడ్లపాడు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం జి.విజయభారతి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిలక్ పర్యవేక్షించారు.



75 త్యాళ్ళూరు జెడ్‌పి విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-పెదకూరపాడు

బుధవారం మండలంలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.ధనుష్ రెడ్డి,కె.వీరాంజనేయులు మండల స్థాయిలో 'ఆల్ ఇండియా క్విజ్ ఆన్ ఫైనాన్సియల్ లిటరసి 2023' అనే అంశంపై స్థానిక హైస్కూల్లో ఆర్‌బిఐ నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించారు. వీరు తర్వాత జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. విజేతలకు నగదు బహుమతితో పాటు ప్రశాంశ పత్రాలను నిర్వాహకులు అందజేశారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి,వీరికి శిక్షణ ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, రమేష్ పీసి చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి అభినందించారు.

ఎంఇఒ-2ను సత్కరించిన యుటిఎఫ్

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండలం ఎంఇఒ-2 గా బాధ్యతలు చేపట్టిన రాయపాటి నరసింహారావు అచ్చంపేట మండల యుటిఎఫ్ నాయకులు కలిసి బుధవారం అభినందించారు. ముందుగా ఆయనకు పూలమాల దుశాలలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా తుమ్మ సౌరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఇద్దరు విద్యాశాఖ అధికారులను నియ మిం చారని ఒకరు కార్యాలయంలోని పనిలో నిమగ్నమై ఉంటారని మరొకరు అన్ని పాఠశాలల పరి రక్షణలో ఉంటారని అన్నారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందిం చేం దుకు ఉపాధ్యాయులతో కలిసి పనిచేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రకాష్, ఎం.శ్రీని వాసరావు జి సుధాకర్ రెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలతో పెనుభారం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపడాన్ని సిపిఎం మండల కార్యదర్శి బి. సూరిబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామకృష్ణ, సిపిఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం మండల కేంద్రమైన అమరావతిలో విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలతో పాటు అవసరంలేని స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రజలపై వేల కోట్ల రూపాయలు అదనపు భారం మోపుతున్నారని దుయ్యబట్టారు. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు విద్యుత్తు దొరుకుతున్నప్పటికీ మార్కెట్‌లో అధిక ధరతో కొనుగోలు చేయటం దుర్మార్గమన్నారు. అవసరం లేని స్మార్ట్ మీటర్ల పేరుతో రూ. 17

అమరావతిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం, సిపిఐ సభ్యులు

వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాన్ని మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని సభ్య సమాజం వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో జలవనరులు సంపూర్ణంగా ఉన్నప్పటికీ మిగులు విద్యుత్తు ఉండాల్సింది పోయి కరెంటు కోతలు విధించడం శోచనీయమన్నారు. అనంతరం విద్యుత్తు ఛార్జీల భారాన్ని తగ్గించాలని కోరుతూ కరెంట్ అధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొహిద్దీన్ వలి, రఫీ, నవీన్, బాషా,నాగుల్ మేరా సిపిఐ నాయకులు సాంబశివరావు, గోపి, శివశంకర్, రాంబాబు, పెద్దిరాజు పాల్గొన్నారు.

నరసరావుపేటలో ఇఇ శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-నరసరావుపేట

స్థానిక ఇఇ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చప్పుడు కాకుండా చాప కింద నీరుల ప్రజలపై విద్యుత్ భారాలను మోపడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య మాట్లాడారు.

సిపిఎం అభిమాని సాంబశివరావు మృతి

ప్రజాశక్తి - వినుకొండ

అనారోగ్య కారణంగా సిపిఎం సాను భూతిపరులు కంతేటి సాంబశివరావు (97) మృతి చెందారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండలం పొట్లూరు పంచాయతిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన సాంబశివరావు గత కొన్ని రోజులుగా అనా రోగ్యానికి గురై మంగళవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఆయన భౌతిక గాయానికి బుధవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించారు. సాంబశివరావు తొలి నుండి సిపిఎం అభిమానిగా సానుభూతి పరుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. వ్యవసాయ రంగంలో ఉంటూ ఖాళీ సమయాలలో పార్టీ కోసం పని చేశారు. కృష్ణాపురంలోని ఆయన నివాసం సిపిఎం ఉద్యమ నిర్మా ణానికి కేంద్ర బిందువుగా కొనసాగింది. అనేకసార్లు వారి నివాస గృహంలో పార్టీ ప్రజాసంఘాల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వ హించుకునేందుకు ఆయన తోడ్పాటును అందించారు. పార్టీ జాతీయ మహాసభలు కలకత్తా నగరంలో జరిగిన సందర్భంలో గ్రామం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను అక్కడికి తరలిం చేందుకు ఆయన కృషి చేశారు. సాంబశివరావుకు నలుగురు కుమా రులు. ఇద్దరు వ్యవసాయ రంగంలో స్థిరపడగా, పెద్ద కుమారుడు కంతేటి శివరామకృష్ణ సిపిఎం సభ్యుడిగా ఉంటూ రైతు సంఘం ్లో, చిన్న కుమారుడు శ్రీమన్నారా యణ కృష్ణాజిల్లాలో పార్టీ కార్య క్రమాల్లో కొనసాగుతున్నారు. మృతదేహాన్ని సందర్శించి అంతిమయాత్రలో పాల్గొన్న వారిలో సిపిఎం పల్నాడు జిల్లా కార్య దర్శి గుంటూరు విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కే. హను మంతురెడ్డి, మండల కార్యదర్శి కె.వి.ఆర్ మోహన్ చందు తది తరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనంతో పాటు టైమ్ స్కేల్ అమలు చేయాలని దాని యూనియన్ అధ్యక్షులు బత్తుల రాజు డిమాండ్ చేశారు. సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాల ఎదుట బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బత్తుల రాజు మాట్లాడుతూ జనవరి 2022 నుండి మినిమం టైమ్ స్కేల్ అమ లుకు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమాన పనికి, సమాన వేతనం అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగ సం ఘం ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపి హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఒకే క్యాడర్ ఒకే వేతనం మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ సత్తెనపల్లిలోని ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. నేషన్ హెల్త్ మిషన్ డాక్టర్లు, స్టాఫ్ నర్స్ లు,కౌన్సిలర్, ఫిజియోథెరపిస్ట్‌లు పాల్గొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

ఎపి మోడల్ స్కూల్‌లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - నరసరావుపేట

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఎపి మోడల్ స్కూల్ లో తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ నిమిత్తం ధరఖాస్తుల స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ బి.రవి నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరములో 7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ నిమిత్తం ఈ నెల 23 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆయా తరగతులకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 26న ప్రవేశ పరీక్ష జరుగుతుందని రిజర్వేషన్లకు లోబడి, మెరిట్ మార్కులు ప్రకారం సీట్లు కేటాయిస్తామని, సీట్లు పరిమితంగా ఉన్నాయని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



నిర్మలా పాఠశాలలో పుస్తకాల అమ్మకంతో దోపిడీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి–తాడేపల్లి పరిధిలోని పలు కార్పొరేట్ పాఠశాలల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వరకు ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు మరోవైపు పుస్తకాల పేరుతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నాయి. నగరంలోని ఆత్మకూరు నిర్మలా ఉన్నత పాఠశాలలో పుస్తకాల బహిరంగ విక్రయం యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాల యాజమాన్యాలు పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకూడదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నగర వ్యాప్తంగా కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజులతో దోపిడీని, పుస్తకాల పేరుతో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కోరుతున్నారు.

నేతన్న నేస్తం దరఖాస్తుకు జీఎస్టీ అక్కర్లేదు

ప్రజాశక్తి - మంగళగిరి

వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద దరఖాస్తు చేసుకునే చేనేత కార్మికులు జీఎస్టీ బిల్లులు నమోదు చేయవలసిన అవసరం లేదని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి బుధవారం తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల వలన తొలుత జీఎస్టీ బిల్లులు సమర్పించాలనే నిబంధన అధికారులు పొందుపరిచారని, ఈ విషయాన్నీ సిఎం దృష్టికి తీసుకువెళ్లి నేత కార్మికుల ఇబ్బందులను వివరించామని చెప్పారు. సిఎం తక్షణమే స్పందించి జీఎస్టీ నిబంధనను ఎత్తివేసారని, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంలో కూడా జీఎస్టీ కాలమ్ తొలగింపజేశారని పేర్కొన్నారు.

కిషోర్‌బాబుకు ఎఎన్‌యు డాక్టరేట్

ప్రజాశక్తి–గుంటూరు

దాసరి కిషోర్‌బాబు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రో ఆక్టివ్ డిడిఓఎస్, ఎటాక్ డిటెక్షన్ విత్ మిషన్ లెర్నింగ్ క్లాసిఫికేషన్ అల్గారిదమ్స్, యూజింగ్ డిఫరెంట్ అన్కోర్రిలేటెడ్ ఫీచర్ సబ్సెట్స్ అనే అంశంపై కిషోర్‌బాబు పరిశోధన చేశారు. డాక్టర్ నాగరాజు దేవరకొండ గైడ్‌గా వ్యవహరించారు.

శివకుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి–గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కొమ్మెర్ల శివకుమార్‌కు విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. శివకుమార్ 'ఏ నోవెల్ అప్రోచ్ ఫర్ వీడియో కంప్రెషన్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్' అంశంపై, డాక్టర్ పి.బిందు మాధవి, ప్రొఫెసర్ కె.జానకి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. శివకుమార్‌కు కాలేజి అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ కె.కృష్ణప్రసాద్ అభినందనలు తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలి

ఆర్ఐవోకు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి–గుంటూరు

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం ఇంటర్ ఆర్ఐఒకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ గతేడాది వరకూ ఇంటర్ బోర్డు విద్యార్థులకు ఉచితంగ పాఠ్యపుస్తకాలు అందించారని, కానీ ఈ సంవత్సరం నుంచి ఇవ్వబోమని ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఈ నిర్ణయం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. ఇప్పటికే అనేక కష్టాలకోర్చి ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులపై ఇటువంటి భారాలు మోపటం సరికాదన్నారు. ఈ విధానాల వల్ల పేదలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా పునరాలోచించి, విద్యార్థులకు యథావిధిగా పాఠ్యపుస్తకాల అందించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, బెంచీలు ఎలక్ట్రికల్ సామానులు, లైట్లు లాంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలపై ఫీజుల నియంత్రణ లేకపోవడంతో ఆయా యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.రూపాస్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్.కె. సమీర్, యశ్వంత్, గణేష్, నాసరయ్య పాల్గొన్నారు.

ఆర్ఐఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజారోగ్య వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - మంగళగిరి

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటానికి యువకులు ముందుకు రావాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ అన్నారు. ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి శాఖ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పిల్లల ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని సాయిప్రసాద్, డాక్టర్ అంబికా, నిర్మల జూనియర్ కాలేజీ డైరెక్టర్ వివి ప్రసాద్ ప్రారంభించారు. సాయి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో రక్తదానం చేసేవారి కొరత ఉందని, అందువలన 17–65 ఏళ్లవారు ఆరోగ్యంగా ఉంటే రక్తం దానం చేయవచ్చునని అన్నారు. ఒకరు రక్తం దానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చునని చెప్పారు. రక్తదాన శిబిరంలో 30 మంది దాకా రక్తం దానం చేశారు. డివైఎఫ్ఐ నాయకులు ఎం.నాగేశ్వరావు 30వసారి రక్తం దానం చేశారు. కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి శాఖ కార్యదర్శి ఎ.జయరాజు, విజె జూనియర్ కళాశాల డైరెక్టర్ పి.రాజశేఖర్, ప్రజాసంఘాల నాయకులు జెవి రాఘవులు, ఎం.రవి, ఎం.భాగ్యరాజు, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు పి.రామ్మోహన్‌రావు, కె.సుందరయ్య, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆసిఫ్‌అలీ పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందుకుంటున్న రక్తదాతలు

యు1 రిజర్వ్ జోన్‌ను తొలగించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి–తాడేపల్లి

తాడేపల్లిలో రైతుల పంట పొలాలపై విధించిన యు1 రిజర్వ్ జోన్ వెంటనే తొలగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. రైతు సంఘం తాడేపల్లి విస్తృత సమావేశం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో బుధవారం జరిగింది. శివశంకరరావు మట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా ప్రస్తుత సిఎం జగన్ తాము అధికారంలోకి వస్తే నెల రోజుల్లో జోన్ తొలగిస్తామని చెప్పిన హామీని నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. సిఆర్‌డిఎ అధికారులు రెండు శాతం భూ బదలాయంపు ఛార్జీలు చెల్లించాలంటున్నారని, ఒక్కో రైతు ఎకరాకు రూ.5.50 లక్షల వరకు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఆంధ్రారత్న పంపింగ్ స్కీమ్ కాలువలో అపార్టుమెంట్ల నుంచి వస్తున్న మురుగును తొలగించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాల్వ దుర్గంధం వెదజల్లడంతో ఆ ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భుగర్భ జలాలు కలుషితమై పొలం పనులకు వెళ్లే వ్యవసాయ కార్మికులు కూడా ఆ నీరు వాడటం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై ఈ నెల 30వ తేదీ విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే మహాధర్నాను జెయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. సమావేశంలో డి.వెంకటరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, బి.గోపాల్ రెడ్డి, సిహెచ్.లక్ష్మారెడ్డి, కృష్ణ, పి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్

మంచి ప్రొఫైల్ డెవలప్ చేసుకోవాలి

ప్రజాశక్తి–గుంటూరు

విద్యార్థులంతా చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. లావు రత్తయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే సిద్ధమై ఉంటారని, ఇప్పటి నుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య

రేపు విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి–తెనాలి

విద్యుత్ వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు శుక్రవారం విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఇఇ వివి చిరంజీవి బుధవారం తెలిపారు. కన్జ్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసల్ ఫోరం (సిజిఆర్ఎఫ్) విజయవాడ ఆధ్వర్యంలో స్థానిక చెంచుపేటలోని విద్యుత్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు అదాలత్ జరుగుతుందన్నారు. సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్, విద్యుత్ ఎస్ఇ, వివిద విభాగాల విద్యుత్ అధికారులు హాజరయ్యే అదాలతోలో వినియోగదారలు పాల్గొని వారి సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, మీటరు, బిల్లుల సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.

ఎంఈఓ 2 జాకబ్‌ను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎంఇఒ-2కు యుటిఎఫ్ సత్కారం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

విద్యాభివృద్ధిలో పెదనందిపాడు మండలాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఎంఇఒ–2 గా బాధ్యతలు స్వీకరించిన పోపూరి జాకబ్‌ను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గురుబ్రహ్మం కోరారు. బుధవారం యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జాకబ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒ బాలసుబ్రమణ్యం, యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సత్యనారాయణ, మండల అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వంశీధర్, శ్రీనివాసరావు, పవన్, నాగేశ్వరావు, భాగ్యరాజు పాల్గొన్నారు.

జయంతిబాబును సత్కరిస్తున్న లక్ష్మీనారాయణ తదితరులు

పాఠశాల యాజమాన్యాలు విద్యాశాఖ నిబంధనలను పాటించాలి

ప్రజాశక్తి–తెనాలి

విద్యాశాఖ నిబంధనలను పాఠశాల యాజమాన్యాలు విధిగా పాటించాలని మండల విద్యాధికారి మేకల లక్ష్మీనారాయణ చెప్పారు. స్థానిక మిషన్ కాంపౌండ్‌లోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో బుధవారం సమీక్షించారు. ప్రభుత్వ సెలవు దినాలను, అకడమిక్ క్యాలెండర్‌ను పాటించాలన్నారు. అటెండెన్స్‌ను నిర్ణీత సమయంలో యాప్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఎంఇఒ–2 జయంతిబాబు మాట్లాడుతూ నెల్లూరులో ఎంఇఒగా పనిచేస్తూ బదిలీపై తెనాలి వచ్చినట్లు చెప్పారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం బస్సులను కండిషన్‌లో ఉంచుకోవాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, డ్రైవర్, కండక్టర్ వివరాలు కూడా సమర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జయంతిబాబును ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో బి.ప్రసాద్, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేలకొరిగి నెలలు గడుస్తున్నాయి..!

• నకరికల్లులోని పొలాల్లో కూలిన విద్యుత్ స్తంభాలు • ఇప్పటికీ అదే పరిస్థితి

ప్రజాశక్తి - నకరికల్లు

విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యంతో రైతులు పూర్తి స్థాయిలో నష్టపోతున్నారు. మార్చి 18వ తేదీన నకరికల్లులో వచ్చిన గాలి, వాన కారణంగా చెట్లు, పొలాల్లోని విద్యుత్ స్తంభాలు నేలకొరి గాయి. యుద్ధప్రాతిపదికన రెండు రోజులకే గ్రామంలో విద్యుత్ సరఫరా ఇచ్చిన అధికారులు, పొలాల్లో కూలిపోయిన విద్యుత్ స్తంభాలను మాత్రం అలాగే వదిలేశారు. నాలుగు నెలలు దాటుతున్నా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే విద్యుత్ లైన్ లు మరమ్మతులు చేయాలని రైతులు ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు పెడచెవిన పెట్టి కాలయాపన చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైతే పొలాల్లోకి వాహనాలు పోవడం కష్టమవుతుందని రైతులు తెలిపారు. ఇక్కడ పనిచేసి బదిలీపై ముప్పాళ్ళ వెళ్లిన ఎఇ రూపాస్ డానియల్‌కు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం

లేదని అన్నారు. మరో పక్క నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను పొక్లెయిన్ సహాయంతో గుంతలయి తీసి నిల్చో పెటా లంటే రూ.2,000 వేలు అదనపు భారం అవుతుంది. తక్షణమే విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల స్పందించి సమస్యను పరిష్కరిం చాలని రైతులు కోరారు. లేనిపక్షంలో విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.ం

టిడ్కో లబ్ధిదారులు ఆ ఇళ్లల్లోనే ఉండాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని 25 వ వార్డులోని 11వ సచివాలయం నందు 52 ఎకరంలోని టిడ్కో గృహాలు పొందిన లబ్ధి దారులకు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్కె రఫానీ మాట్లాడుతూ లబ్ధిదారులు తప్పని సరిగా ఆ ఇళ్లలో నివసించాలని, వసతులు పూర్తిస్థాయిలో చేశామని చెప్పారు. అక్కడ ఏమైనా సమ స్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

వైద్యశాలకు సెలైన్ స్టాండ్స్ అందజేత

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక ఏరియా వైద్యశాలకు స్థానిక వృంద మహిళా కళాశాల చైర్మన్ గంగారపు అనుషా రూ.30 వేల విలువైన సెలైన్ స్టాండ్స్ లను అందించినట్లు అభివద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వృందా మహిళా కళాశాల చైర్మన్ జి.అనూష ఆసుపత్రిలో రోగుల అవసరాల నిమిత్తం సెలైన్ స్టాండ్స్ అవసరం ఉం దని తెలియచేసిన వెంటనే స్పందించి ఆమె పుట్టినరోజును పురస్కరించకుని రూ.30వేల విలువైన సెలైన్ స్టాండ్స్ ను అందివ్వడం సంతోషకరం అన్నారు. అనూషను ఘనంగా సత్కరిం చారు. ఆసుపత్రి ప్రధానవైద్యులు లక్ష్మణరావు, ఆర్. ఎంఒ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కిలో వెండి హారతులు బహూకరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక గబ్బిటివారి వీధిలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి ఒక కిలో వెండి హారతులను విశ్రాంత స్టేట్ బ్యాంక్ ఎంప్లాయ్ నంబూరి వెంకటనారాయణ కుటుంబ సభ్యులు బుధవారం బహూకరించారు. కేజీ వెండితో తయారు చేయించిన ఏక హారతి, పంచ హారతి, కుంభ హారతి, నక్షత్ర హారతులను ఆలయ ధర్మకర్త గబ్బిటి రామ కృష్ణ దంపతులకు వెంకటనారాయణ కుటుంబసభ్యులు అందజేశారు. సుమారు వందేళ్ల చరిత్ర కలిగిన ఈ దేవా లయానికి వెండి హారతులను బహూకరించడం ఆనందంగా ఉందన్నారు. కార్య క్రమంలో ప్రసాద్ దంపతులు, సంపత్ దంపతులు, నాయుడు శివకుమార్, ఎ.వెంకట్రావు, ఆలయ అర్చకులు ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

5 శాతం పుస్తకాల ఇండెంట్ ఇవ్వండి

ప్రజాశక్తి - రెంటచింతల

ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కావలసిన పుస్తకాల ఇండెంట్ బుక్స్ స్టేటస్ ఎంఇఒ లో లాగిన్ లో ఉంచాలని డిప్యూటీ డిఇఒ వెంకటేశ్వరరావు కోరారు. ముందుగా ఐదు శాతం సొమ్మును ఆన్లైన్లో చెల్లించాలని, మిగిలిన 95 శాతం సొమ్మును పుస్తకాలు తీసుకున్న తర్వాత చెల్లించాలన్నారు తన పరిధిలో 131 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నట్లు చెప్పారు.

అవార్డులు అందుకున్న 'ఆణిముత్యాలు'

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని విజయపురిసౌత్ లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తర గతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి పొందిన మెరిట్

విద్యార్థుల కోసం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి గోవిందయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, మాచెర్ల ఎంపిడిఓ కోటేశ్వర రావు, తోట కూర పరమేశ్వరరావు, పాఠశాల పీఎంసి చైర్మన్ ధర్మ వరపు వెంకట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. పాఠశాలలో ప్రథమ బహుమతి అడేపు గాయత్రి, ద్వితీయ బహుమతి అడేపు భవ్యశ్రీ, తతీయ బహుమతి చెన్న అక్షర అందుక ున్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో టీచర్లు ఆనందబాబు, లక్ష్మి, కోటేశ్వర రావు, మల్లికార్జున, రమేష్, విజయలక్ష్మి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మానసిక పునరుత్తేజానికి యోగా

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకరుల యంత్రాంగం

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం నరసరావుపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రాంగణంలో శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. శోభా రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సం దర్భంగా శోభారాణి మాట్లాడుతూ ప్రస్తుత పరి స్థితు లలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవడం వలన మానసిక ఆరోగ్యాన్ని కోల్పో తున్నా రని, తద్వారా గుండె జబ్బులు, బీపీ, షుగర్ లాంటి వ్యాధులకు గురవు తున్నా రన్నారు. ప్రతి ఒక్కరూ 45 నిమిషాలు యోగ సాధన చేయడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చుని, ఒత్తిడి నుండి విముక్తి పొంద వచ్చన్నారు. యోగా కార్య క్రమంలో నేర్చుకున్న ఆసనాలు, ప్రాణాయామం, మెడి టేషన్ యోగా క్రియలను అందరికీ తెలియజేస్తూ, ప్రతి ఒక్కరికి యోగ సాధన గురించి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్,టిబి, లెప్రసి అధికారి డాక్టర్ కె.పద్మావతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ నాగ పద్మజ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రవీంద్ర రత్నాకర్, డాక్టర్ కె. సాంబశివ రావు, డెమో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో కూడా విద్యార్థులతో యోగా శిక్షణ నిర్వ హించారు. బెల్లంకొండలో డాక్టర్ ఆర్. శ్రీని వాస్ ప్రభుత్వ ఆయుష్ శాఖ వైద్యాధికారి ఆధ్వర్యంలో, హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో,చిలకలూరిపేటలోని ఏఎంజీలో, ముప్పాళ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

యోగా ప్రయోజనాలను వివరిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. శోభారాణి

10(ఎ)నావల్ యూనిట్ ఎన్.సి.సి ఆఫీసర్ కొంజేటి సాయిజగన్నాథరావు ఆధ్వర్యంలో ఎన్‌సిసి విద్యార్థులో యోగాసనాలు వేయించారు. అమరావతి మండలంలోని అమరావతి, మల్లాది గ్రామాల్లో, పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్ళూరులో జిల్లా ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో యోగాలో అవార్డు పొందిన జె.ప్రశాంత్ ను షీల్డు, ప్రశాంశపత్రంతో అభినందించారు. నాదెండ్ల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది యోగాసనాలు చేశారు.నూజెండ్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్కూలు విద్యార్థులతో యోగా లో భాగమైన కొన్ని ఆసనాలు వేయించారు. విజయపురిసౌత్ లోని ఆంధ్ర ప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వైఎస్ఎస్ చౌదరి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు.

పచ్చిరొట్ట పైర్ల భూమి సారవంతం

ప్రజాశక్తి - నూజెండ్ల

పచ్చిరొట్ట పైర్ల సాగుతో నేల సారవంతం అవు తుందని మండల వ్యవసాయ అధికారి షేక్ సుగుణా బేగం అన్నారు. మండలంలోని తలార్లపల్లి రైతు భరోసా కేం ద్రాన్ని ఆమె సందర్శించారు. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్ల సాగుతో రసాయనిక ఎరువుల వద్ద వాడకం తగ్గించుకోవచ్చునని తద్వారా పెట్టుబడులు తగ్గు తాయన్నారు. పచ్చిరొట్ట పైర్ల ప్రాధాన్యం రైతులు గుర్తిస్తే సాగు భూములు ఆరోగ్యంగా మారుతాయని తెలిపారు. కౌలు రైతులు పంట సాగు హక్కు పత్రాలు పొందాలని, వీటి ద్వారా సాగు భూమిలేని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల రైతులకు రైతు భరోసా పథకం, పం టల భీమా, మద్దతు

ధరకు పంట ఉత్పత్తులు కొనుగోలు, పంట నష్ట పరిహారం,తదితర పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఆర్బికే నందు 50 శాతం రాయితీ పై జీలుగ, జనుము,పిల్లిపేసర విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యల్.ఎలీషా, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

డాలర్ సిటీ స్థలాలపై విచారణ

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని మార్కాపురం రోడ్డు పసుపులేరు బ్రిడ్జి వద్ద నూతనంగా వేసిన వెంచర్ భూములపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినుకొండ తహశీల్దార్ కిరణ్ కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, ప్రభుత్వ చుక్కల భూములు, లోకాయుక్తలో కేసు విచారణ అం శాలపై మీడియాలో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ స్పం దిస్తూ విచారణకు ఆదేశించగా అయా భూముల్లో ఉన్న వ్యక్తుల వద్ద డాక్యుమెంట్లతో 21వ తేదీ హాజరుకావాలని తాసిల్దార్ ఇచ్చిన ఆదేశాల మేరకు బుధవారం వినుకొండ తాసిల్దార్ కార్యాలయానికి పత్రాలతో హాజరయ్యారు. తిమ్మాయపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 717/5, 720/4-1, 720/4-2, 720/4-4, 721, 722/1 ,739/1, 741/13 మొదలగు సర్వే నెంబర్ల డిస్త్రీర్ణంపై విచారణ చెప్పడం జరి గిందని తహశీల్దార్ తెలిపారు. 23 మం దికి నోటీసులు జారీ చేయగా 17 మంది హాజరైనట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న హక్కు పత్రములు పరిశీలించి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవి న్యూ అధికారులు స్టేట్ మెంట్లు రికార్డు చేసినట్లు చెప్పారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు వివరించారు.

జీవాలు ఆరోగ్యానికి నట్టల నివారణ

ప్రజాశక్తి - నరసరావుపేట

గొర్రెలు,మేకలు తదితర జీవాలు రోగాల బారిన పడ కుండా ఆరోగ్యంగా ఉండాలంటే నట్టల నివారణ మందులు తప్పని సరిగా తాగించాలని కర్లకుంట పశు వైద్యులు డాక్టర్ సాయి మహేష్ రెడ్డి గొర్రెల పెంపకం దారులకు సూచించారు.నట్టల నివారణ పక్షోత్సవాలలో భాగంగా ఈ నెల15 నుండి 30 వరకు జీవాలకు టీకాలు వేస్తున్నట్లు పేర్కొ న్నారు. సోమవారం రొంపిచర్ల మండలంలోని కర్లకుంటలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన నట్టల నివారణ మం దులను జీవాలకు తాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి మహేష్ రెడ్డి మాట్లాడుతూ డీవార్మింగ్ చేయడం వలన జీవాల మేత బాగా మేయడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటూ రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్య మైన పిల్లలను జన్మిస్తాయని చెప్పారు. పశు వైద్యశాలలో ముచ్చు,నీలి వ్యాధికి టీకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గొర్రెల పెంపకం దారులు తమ గొర్రెలకు, మేకలకు పశు బీమా పథకం ద్వారా బీమా చేయించుకోవాలని సూచిం చారు. ఒక్కొక్క రైతుకు గరిష్టంగా 50 గొర్రెల వరకు బీమా వర్తిస్తుందని, ఒక గొర్రె,మేకకు ఆరు నెలలు పైబడిన జీవాలకు మూడేళ్లకు రూ.80 చెల్లిస్తే ప్రమాదం లేక వ్యాధుల ద్వారా మరణించినప్పుడు ఒక్కో జీవానికి రూ.6 వేలు సంబం ధిత ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లిస్తుందని వివరించారు.

జీవాలకు నట్టల మందు తాగిస్తున్న డాక్టర్ సాయి మహేష్ రెడ్డి

ఇళ్ల నిర్మాణంపై కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి -మేడికొండూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకములోని రీ సర్వే పనులు వేగవంతం చేసి, నిర్దేశించిన సమయములోపే, సంబంధిత అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని వరగానీ గ్రామ సచివాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామములో భూ రీ సర్వే పనులు ఏ మేరకు పూర్తి చేశారు, అనే అంశాన్ని సంబంధిత రెవిన్యూ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సచివాలయములోని అన్ని శాఖల ద్వారా ప్రజలకు అందవలసిన సేవలు సక్రమముగా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో విలేజ్ క్లినిక్, లో వైద్యులు అందుబాటులో ఉండే సమయాలను ప్రచారం ఎక్కువగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాజకుమారి, అదనపు కలెక్టర్ శివ నారాయణ శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివనాగిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, సర్వే శాఖ ఏడి నాగ శేఖర్, తాసిల్దార్ జి కరుణ కుమార్ పాల్గొన్నారు.

ఆలయం ఎదుట ఆర్యవైశ్యుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరులోని లాలాపేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో రాజకీయ నాయకులతో కూడిన కమిటిని నియమించడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం ఆర్యవైశ్యులు టిడిపి కార్పొరేటర్ ఇ.వర ప్రసాద్ (బాబు) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆలయ కమిటి ఏర్పాటులో ఎమ్మెల్యే ముస్తాఫా ఏకపక్షంగా వ్యవహరించారని వారు విమర్శించారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన ఆలయంలో ఇతరులకు అవకాశం కల్పించడం దారుణం అన్నారు. ఆర్యవైశ్య సంఘాలతో సంప్రదించకుండా ముస్తాఫా సొంత కమిటీ ఏర్పాటు చేశారని వారు ఆలయం ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌కు సైతం సమాచార లేకుండా కమిటీ ఏర్పాటు చేసినట్టు ఆరోపించారు. సగం మంది సభ్యులతో రహస్యంగా కమిటీ ఏర్పాటు, హడహుడిగా ప్రమాణ స్వీకారం చేయించడం ఏమిటని ప్రశ్నించారు. ఆలయంలో వైసిపి రంగులతో బెలూన్లు ఎగురవేయడం తగదన్నారు.

కాపు ఉద్యమం జగన్‌కు తాకట్టు : టిడిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : కాపులను, కాపు ఉద్యమాన్ని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సిఎం జగన్ వద్ద తాకట్టు పెట్టారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు ఆరోపించారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్ జగ్గంపేటలో కాపుల రిజర్వేషన్లు నా చేతిలో లేదని మాట్లాడినప్పుడు ముద్రగడ ఎక్కడ దాక్కున్నాడని ప్రశ్నించారు. రెండేళ్లక్రితం కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్రాలకు కట్టబెట్టినా ముద్రగడతోపాటు వైసిపిలోని ఎంతో కాపు నాయకులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా కేంద్ర వద్ద ముద్రగడ ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. సమావేశంలో బి.రామారావు, కె.సాంబశివరావు పాల్గొన్నారు.

నూతక్కి పాఠశాలకు 10 కంప్యూటర్ల బహూకరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి, ఎన్నారై కొండా చంద్రశేఖర్ రెడ్డి 10 కంప్యూటర్లను బహూకరించారు. బుధవారం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల రిటైర్డు హెచ్‌ఎం భీమిరెడ్డి శివారెడ్డి చేతుల మీదుగా దాత చంద్రశేఖర్ రెడ్డి కంప్యూటర్లను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాజీవ్ రత్న మాట్లాడుతూ... తమ పాఠశాలలో చదువుని విదేశాల్లో స్థిరపడిన ఎన్నారై, రూరల్ హోప్ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు, కొండా చంద్రశేఖర్ రెడ్డి పాఠశాలవిద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలనే లక్ష్యంతోరూ.2 లక్షల విలువైన 10 కంప్యూటర్లను అందజేయడం ఎంతైనా అభినందనీయమన్నారు.

నేడు, రేపు వర్సిటీలో మెగా జాబ్‌మేళా

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విసి తదితరులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గురువారం, శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తామని విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు వివరాలను వర్సిటీలో బుధవారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక సంస్థల నుండి ప్రతినిధులు హాజరవుతారని, విశిష్ట రంగాలలోని 100కు పైగా సంస్థలకు, కార్యాలయాలకు ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. 10 వేల మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. వర్సిటీతో పాటు అనుబంధ కళాశాలలలోని విద్యార్థులూ హాజరవ్వొచ్చని, యూజీ, పీజీ, ఐటీ, బీటెక్, ఎంసిఎ, ఎంబిఎ, విద్యార్హతగా కలిగిన వారికి ఈ జాబ్‌మేళా సువర్ణావకాశమని చెప్పారు. ఐటి, ఐటిఇఎస్, బిపిఒ, కెపిఒ, ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్స్, రీటైల్ ఇండస్ట్రీస్, బ్యాంకింగ్, ఎన్‌బిఎఫ్‌సి, టెలికామ్, ఇన్సూరెన్స్, మెడికల్, ఫార్మా వంటి రంగాల నుండి ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ మెగా జాబ్ మేళా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు కొనసాగుతుందని, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్ధయ్య, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇ.శ్రీనివాసరెడ్డి, ప్రొఫెసర్ జి.అనిత పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో రీసెర్చ్ మెథడాలజీ వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స మహిళా కాలేజిలో బుధవారం గణిత, భౌతిక, సాంఖ్యశాస్త్ర విభాగాల వారు రీసెర్చ్ మెథడాలజీపై వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి అధ్యక్షత వహించగా, డాక్టర్ ఎం.శ్రీనివాస నారాయణ, డాక్టర్ బివిహెచ్.కామేశ్వరశాస్త్రి పాల్గొని ప్రసంగించారు. శ్రీనివాస నారాయణ మెథడాలజీ గురించి వివరిస్తూ, రీసెర్చ్ ఎలా చెయ్యాలి, సమస్యలను ఎలా గుర్తించాలి, సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా మెళకువగా ఉండాలి తదితర అంశాను వివరించారు. కామేశ్వర శాస్త్రి ఉత్తమమైన రీసెర్చ్ విధానంలో ప్రజలతో ఎలా వ్యవహరించాలి, ప్రాథమిక స్థాయి విషయాల గురించి, సాంఖ్యక శాస్త్ర, భౌతిక, గణిత శాస్త్ర విషయాలపై ఎలా రీసెర్చ్ చేయాలనేది వివరించారు.

యోగా దినోత్సవం..

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సెయింట్ ఆన్స్ కాలేజిలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాని అధ్యక్షతన నిర్వహించారు. కాలేజి ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరిరెడ్డి యోగాసనాలు ఎలా ఆచరించాలో వివరించారు.

పలుచోట్ల యోగాడే నిర్వహణ

యోగాసనాలపై కెఎల్‌యులో శిక్షణ ఇస్తున్న యోగా గురువులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

శారీరక,మానసిక రుగ్మతల నుండి మనిషి తనను తాను విడిపించుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఇషా పౌండేషన్ మెంటార్ జగదీష్ అన్నారు. కెఎల్ డీమ్డ్ యూనిర్శిటీలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీసి డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో విసి డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొన్నారు. కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వడ్డేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగాసనాలపై కెఎల్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ హనుమంతరావు శిక్షణ ఇచ్చారు.

ప్రజాశక్తి-తెనాలి

వయోభేదం లేకుండా సంభవిస్తున్న గుండె జబ్బులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వైద్య సలహాలు పొందాలని డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన ఆంజనేయ యోగా ధ్యానమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. యోగా ధ్యానమండలి తరపున డాక్టర్ కెవివి సత్యలక్ష్మి జ్ఞాపకార్థం ముగ్గురు నర్సులకు ఉత్తమ నర్సింగ్ పురస్కారాలను అందించారు. బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసి కళాశాలలో ఎస్ఎఫ్ ఏఎస్ఎన్ చాప్టర్, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వెంకటేశ్వర యోగా ధ్యాన కేంద్రం గురువు ఎం.రమణయ్య విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రొఫెసర్ వై.ఫణికృష్ణ, ఎన్ఎస్ఎస్ టీమ్ మెంటార్ కె.కల్యాణ్‌చక్రవర్తి, సునీల్‌కుమార్, లలితేంద్ర, లోకేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

మానససరోవరం ఆధ్వర్యంలో స్థానిక సిఎస్‌ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో అరవింద హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు. ఉండవల్లి గుహల వద్ద ఆత్మకూరు కొండయ్య ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) డివిజనల్ మేనేజర్ దుష్యంత్ ఆధ్వర్యంలో కృష్ణా కెనాల్ జంక్షన్ గూడౌన్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజాశక్తి - మంగళగిరి

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్ కమాండెంట్ కెఎస్ఎస్ వీ సుబ్బారెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని ఆరవ ఏపీఎస్పీ బెటాలియన్‌లో ప్రత్యేక యోగా శిక్షణా శిబిరం నిర్వహించారు. బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఈఎస్ సాయి ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ లు మురళీకష్ణ, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వికలాంగులకు వాహనాలు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

వికలాంగులకు పూర్తిస్థాయిలో అండగా ఉండాలని ఉద్దేశంతో వారికి మూడు చక్రాల స్కూటీలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. నియోజకవర్గానికి చెందిన ఎనిమిది మంది వికలాంగులకు వాహనాలను ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వద్ద బుధవారం అందించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ రూ.1.25 లక్షల నుంచి రూ.1.50 లక్షలతో ఒక్కో వాహనాలను కేటాయించినట్లు చెప్పారు. వాహనాల మంజూరుకు నిబంధనలున్నాయని, వాటి ప్రకారం దరఖాస్తు చేసుకుంటే అర్హులకు మంజూరవుతాయని అన్నారు.

అమర్‌నాథ్ హత్యకు నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలేనికి చెందిన ఉప్పల అమర్నాథ్ హత్యకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరిలో ర్యాలీ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి వై.గోపి మాట్లాడారు. నాయకులు ఎం.అభిషేక్, ఎల్.ప్రవీణ్ కుమార్, జి.ప్రవీణ్ కుమార్, వై.మోహన మణికంఠ, ఆకాష్, విజయ్, పాల్గొన్నారు.

ధనుంజయరావుకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - మంగళగిరి

కాలికి ఇటీవల దెబ్బతగిలి చింటివద్దే చికిత్స పొందుతున్న టిడిపి రాష్ట్ర చేనేత నాయకులు గుత్తికొండ ధనుంజయరావును బుధవారం ఆయన నివాసంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘాల నాయకులు పరామర్శించారు. వీరిలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ వెంగళ కోటేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు పి.బాలకృష్ణ, పి.నాగేశ్వరరావు, ఆర్.పరమేశ్వరరావు, కె.ఫ్రాన్సిస్, కె.కోటేశ్వరరావు, డి.రామారావు, బి.బాలతేడేరు, డి.మల్లేశ్వరరావు, జి.వెంకటకృష్ణ, డి.ఈశ్వరరావు, బి.గిరిబాబు ఉన్నారు.

ఆర్‌బిఐ క్విచ్‌లో నారాకోడూరు జెడ్‌పి విజయం

ప్రజాశక్తి - చేబ్రోలు

ఆర్‌బిఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో నారాకోడూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఆర్థిక అక్షరాశ్యత అంశంపై నారాకోడూరు జెడ్‌పిలో పోటీలు నిర్వహించగా ఐదు పాఠశాలలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. నారాకోడూరు పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు చిత్రలేఖ, భువనేశ్వరి ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. రెండో స్తానంలో శేకూరు జెడ్‌పి, మూడో స్థానంలో వేజెండ్ల జెడ్‌పి పాఠశాలలు నిలిచాయి. విజేతలకు స్టేట్ అఫ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేబ్రోలు చీఫ్ మేనేజర్ నోడల్ ఆఫీసర్ సంజీవ్ బన్సల్ ధ్రువపత్రాలు అందించారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతోపాటు గైడ్ టీచర్ రాజ్యలక్ష్మిని హెచ్‌ఎం ఎం.ఏడుకొండలు, పిసి చైర్మన్ అంకమ్మరావు అభినందించారు.

పొన్నూరు ఎంపిడిఒగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు ఎంపిడిఒగా అడిగొప్పల శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు గ్రామ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. తుళ్లూరు మండలం ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా బదిలీ అయినట్లు శ్రీనివాసరావు తెలిపారు. పొన్నూరు మండలం అభివృద్ధికి ఆయా శాఖల సమన్వయంతో కృషి చేస్తానని చెప్పారు.

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ

వైద్యారోగ్యశాఖ సిబ్బందికి ముగిసిన బదిలీలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ కేడర్లలో పనిచేస్తున్న సిబ్బందికి బుధవారం బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా యూనిట్‌గా చేపట్టిన ఈ బదిలీల్లో జిల్లా పరిధిలోని ల్యాబ్ టెక్నిషియన్, ల్యాబ్ అటెండెంట్, డ్రైవర్, తోటి, స్వీపర్, ఆపరేషన్ థియేటర్ అటెండెంట్, ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్‌లి, ఆఫీస్ సబార్డినేట్, క్లాస్ 4, ఫామిలీ వెల్ఫేర్ వర్కర్, ఫామిలీ ప్లానింగ్ వర్కర్ పోస్టులకు సాధారణ బదిలీల కౌన్సెలింగ్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం బదిలీ ఉత్తర్వులను డిఎంఅండ్‌హెచ్‌ఒ ఆయా ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల డిఎంఅండ్అండ్‌హెచ్‌ఒ డాక్టర్ విజయమ్మ, పల్నాడు డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఒ డాక్టర్ జి.చంద్రశేఖర్, డాక్టర్ ఇ.అన్నపూర్ణ, డాక్టర్ రత్నమన్మోహన్, డాక్టర్ సుబ్బరాజు , రాజేంద్రప్రసాద్, రజాక్ పాల్గొన్నారు.

శివారు గ్రామాల్లోనూ బిఎస్‌ఎన్‌ఎల్ టవర్లు

ప్రజాశక్తి - నరసరావుపేట

మాట్లాడుతున్న బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు

సిగ్నల్స్ లేని పల్నాడు జిల్లా శివారు గ్రామాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని గుంటూరు టెలికం జిల్లా సేల్స్, మార్కెటింగ్ అసిస్టెంట్ జనరల్ మేనేజరు ఎం.ఎస్.ప్రసన్న కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఎర్రాప్రగడ టెలికాం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వినియోగదారుల అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలో 20 ఎక్స్ఛేజీలున్నాయని, 2 వేల ల్యాండ్ లైన్ కనెక్షన్‌లు, 4,400 ఫైబర్ కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికీ 15 వైఫై పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేట డిఇ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రైవేటుతో ప్రమేయం లేకుండా చిలకలూరిపేట, నరసరావుపేట కస్టమర్ సర్వీసు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్‌డిఇ నాగరాజు మాట్లాడుతూ వినియోగదారుల ఫిర్యాదులకు తక్షణమే స్పందిస్తున్నామన్నారు. జెటిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వినియోగదారునికి తమ వంతుగా సేవలు అందిస్తున్నామన్నారు. టెలికం సలహా కమిటి ఉమ్మడి గుంటూరు జిల్లా సభ్యులు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ బిఎస్‌ఎన్‌ఎల్‌కు పూర్వ వైభవం చేకూరబోతున్నట్లు చెప్పారు. 4జి, 5జి సేవలను అందించేందుకు కేంద్రం ప్రభుత్వం రూ.89,047 కోట్ల కేటాయించిందని చెప్పారు.

సుహృద్భావ వాతావరణంలో బక్రీద్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు: గుంటూరు నగరంలో ఈనెల 29న బక్రీద్ పండుగ సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, నగరపాలక సంస్థకు ముస్లిం మతపెద్దలు సహకరించాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయడు కోరారు. ఈ మేరకు బుధవారం జిఎంసి కాన్ఫరెన్స్ హాల్లో ముస్లిమ్ మత పెద్దలు, గోసంరక్షణ సమితి సభ్యులు, పోలీసు, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కోరారు. అనధికార జంతువధ నిషేధమని, జిఎంసి ఏర్పాటు చేసిన జంతువధశాలను వినియోగించుకోవాలన్నారు. గోవధ నిషేదం అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలని, మసీదుల్లో ముస్లిం పెద్దలు గోవధ నిషేధము, పండుగ నిర్వహణపై సూచనలు చేయాలన్నారు. బక్రీద్ పండుగ రోజు ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేసుకొనే ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సి.హెచ్.శ్రీనివాసరావు, సిఎంహెచ్‌ఒ విజయలక్ష్మి, ఎంహెచ్‌ఒ భానుప్రకాష్, డిఎస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.



చీరలు అందచేస్తున్న తులసీ రామచంద్రప్రభు

ఘనంగా తులసి రామచంద్రప్రభు, కృష్ణ చైతన్య పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రముఖ పారిశ్రామికవేత్త తులసి రామచంద్ర ప్రభు, ఆయన కుమారుడు తులసి కృష్ణచైతన్య పుట్టినరోజు వేడుకలు బుధవారం రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, అభిమానుల సమక్షంలో వైభవంగా జరిగాయి. స్థానిక రాజేంద్ర నగర్‌లోని రామచంద్రప్రభు స్వగృహంలో ఏర్పాటు చేసిన భారీ కేకును ఆయన కట్ చేశారు. వివిధ పార్టీల నాయకులూ, కర్యకర్తలు పాల్గొని ప్రభుకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు గజమాలతో సత్కరించారు. భవిష్యత్తులో తులసి గ్రూప్ సంస్థలు మరింత పురోభివృద్ధి చెందాలని, పారిశ్రామిక వేత్తగా రామచంద్ర ప్రభు, చైతన్యలు మరింత రాణించాలని ఆకాంక్షించారు. రామచంద్రప్రభు మాట్లాడుతూ ఆత్మీయుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. పేద అభ్యున్నతికి తులసి సంస్థలు బాసటగా నిలుస్తాయన్నారు. స్థానిక అరండల్‌పేటలోని తులసీ కార్పొరేట్ కార్యాలయంలోనూ వేడుకలు నిర్వహించారు. అనంతరం బాటసారులకు సంస్థ సిబ్బంది మజ్జిగ పంపిణీ చేశారు. ప్రభు అభిమాని బి.రాజు ఆధ్వర్యంలో చినపలకలూరు పోలేరమ్మ ఆలయ ప్రాంగణంలో పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిరియాల శ్రీనివాస్, దళవాయి సుబ్రహ్మణ్యం, కనకం నరసింహారావు, తోట రామకష్ణ, కొక్కెర శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

శారీరక, మానసిక దృఢత్వానికి యోగా

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

శారీరక, మానసిక ధృడత్వానికి యోగా ఒక మంచి సాధనమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఆయుష్ శాఖ ఏర్పాటు చేసిన 9వ అంతర్జాతీయ యోగా డేలో కలెక్టర్‌తోపాటు జెసి జి.రాజకుమారి, ఎమ్మెల్యే ముస్తఫా, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ ఎం.శేషగిరిరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ సహాయ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పటాన్, నగర మేయర్ శివనాగ మనోహర్‌నాయుడు, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్‌ఒ చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. ఈ యోగాలో జిల్లా అధికారులు, స్థానిక నర్సింగ్ విద్యార్థులు, వివిధ కాలేజీల విద్యార్థులు, బుద్ధయోగా ఇన్‌స్టిట్యూట్ ట్రైనర్‌లు పాల్గొన్నారు. శాప్ చీఫ్‌కోచ్ వెంకటేశ్వరరావు ఒక గంటపాటు యోగాను అందరితో చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి యోగా సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఆర్‌డిఒ ప్రభాకర్‌రెడ్డి, అయూష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ అనిత, మెడికల్ అధికారి కోటేశ్వరరావు, డిఎంహెచ్‌ఓ శ్రావణ్ బాబు, పంచాయతీ రాజ్ శాఖ ఎస్‌ఇ జి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో..

ప్రజాశక్తి-గుంటూరు లీగల్ : జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారధి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు రాజగోపాలరావు, జి.అర్చన, సీతారామకృష్ణారావు, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రమౌళీశ్వరి, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కెవికె.సురేష్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వి.బ్రహ్మారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో..

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించగా కళాశాల పాలకమండలి ఛైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా యోగాచార్యులు

ఆర్.ఎ.అప్పారావు విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించారు. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ అండ్ జెసిలో..

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో బుధవారం యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యోగా గురువులు పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులకు యోగా ఆవశ్యకతను చెప్పారు. శారీరక, మానసిక శ్రేయస్సు కోసం యోగా సాధన ఎంతో ఉపయోగపడుతుందని కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొలా శ్రీనివాస్ పాల్గొన్నారు.

భాష్యంలో..

యోగాభ్యాసం ద్వారా శారీరక మానసిక సమతుల్యత సాధించవచ్చని తద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని భాష్యం ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. స్థానిక గోరంట్లలోని భాష్యం క్యాంపస్‌లో

నిర్వహించిన యోగా దినోత్సవంలో రామకృష్ణ పాల్గొని విద్యార్థులకు యోగా ప్రాధాన్యతను వివరించారు.

అభ్యుదయ కాలేజీలో..

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా కాలేజి, ఎసిఎంఇ స్కూల్ విద్యార్థులు యోగాసనాలు అభ్యాసం చేశారు. పతంజలి శిక్షకులు శకుంతల, రామచంద్ర మిషన్ శిక్షకులు శైలజ, వాణి పాల్గొని విద్యార్థులకు మెడిటేషన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ బిఎస్‌ఆర్‌కె ప్రసాద్, ప్రిన్సిపాల్ బి.రోహిణీదేవి పాల్గొన్నారు.

చిప్స్ కాలేజీలో..

చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, వై.ఎం.కె.యోగా సెంటర్ సహకారంతో యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర, యోగా టీచర్ కొండ శ్రీలత పాల్గొన్నారు.

మలినేనిలో యోగా దినోత్సవం

పుల్లడిగుంటలోని మలినేని మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో యోగా దినోత్సవం నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ ప్రెసిడెంట్ కందిమళ్ల స్వప్న, ఎంబిఎ విభాధిపతి పి.కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో యోగా విక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు షేక్.జిలానీ, డాక్టర్ సుబ్బారావు పర్యవేక్షించగా, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డీన్ జంపని కిషోర్‌బాబు పాల్గొన్నారు.

కిట్స్ కాలేజిలో..

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా శిక్షకులు టి.తేజ, మెడిటేషన్ శిక్షకులు రామకోటేష్, కాలేజి ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు యోగా దినోత్సవాన్ని ప్రారంభించారు.

కళ్లంలో ఇంజినీరింగ్ కాలేజీలో..

కళ్లం ఇంజినీరింగ్ కాలేజీలో యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు యోగా సాధన చేశారు. యోగా ప్రాధాన్యతను కాలేజి డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, ఇసిఇ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ పి.పున్నారెడ్డి, సిహెచ్ శ్రీనివాసరావు, డి.శ్రీనివాసులు జి.రాజు పర్యవేక్షించారు.

చలపతి ఫార్మసీ కాలేజీలో

చలపతి ఫార్మసీ కాలేజీలో హార్ట్‌ఫుల్‌నెస్ విభాగం నుండి డాక్టర్ వై.సీతాప్రసాద్, వి.సుజాత ఆసనాలు వేయించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.రామారావు మాట్లాడారు.